విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 29, డిసెంబర్ 2022

ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష

విశాలాంధ్ర - నంద్యాల : ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య లౌకిక వేదిక

ఆధ్వర్యంలో నిరసన దీక్షను చేపట్టారు. నంద్యాల తాలూకా ఆఫీసు ఎదురుగా నిర్వహించిన ఈ దీక్షను జమాతీస్లామీ హింద్ సీనియర్ నాయకులు జనాబ్ మోమిన్ గౌస్ మోదిన్ ప్రారంభించారు. పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక కన్వీనర్ మొహమ్మద్ అబులైస్, కో కన్వీనర్ మస్తాన్ ఖాన్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ మస్తాన్వలి, జమాతీస్లామి నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్, హుస్సేని, భాస్కర్ దీక్షలో పాల్గొన్నారు. మాజీమంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్సీ ఎన్ ఎమ్ డి ఫారూఖ్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఐయుఎంఎల్ మౌలానా అబ్దుస్ సలాం,ఆవాజ్ పట్టణ అధ్యక్షులు బాబూల్లా, ఇమాముల సంఘం నాయకులు మౌలానా అబ్దుల్లా, అబ్దుల్ హాది, టిడిపి నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, అసదుల్లా, మునీర్ పాల్గొన్నారు. ఫరూక్ మాట్లాడుతూ అధిష్టానంతో మాట్లాడి లోక్సభలో ఉమ్మడి పౌర స్మృతి బిల్ కు వ్యతిరేకంగా ఓటు ఇవ్వమని కోరతామని, మోడీ, ఈడీకి భయపడి అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి తప్ప వాస్తవానికి ఈ బిల్లును అందరూ వ్యతిరేకించారన్నారు. వక్తలు మాట్లాడుతూ ఏదేమైనా దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలందరూ కలసి ప్రజాస్వామ్య లౌకికవాదులుగా తమ ఐక్యత చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల ప్రభుత్వ ఖాజి జనాబ్ ముహమ్మద్ సందాని దీక్షలో పాల్గొన్నవారికి నిమ్మరసం ఇవ్వడం ద్వారా దీక్షను విరమింపచేశారు.

పారిశుద్ధ్యం,నీరు మరియు పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రం లోనీ మహిళా సమాఖ్య భవనంనందు బుధవారం నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత అంశాల పై ఏపిఎం అంబమ ఆధ్వర్యంలోఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ను రిసోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం వాటర్,అర్గ్,మహిళా అభివృద్ధి సొసైటీ,ఆధ్వర్యంలో నీరు

పారిశుధ్యం మరియు పరిశుభ్రత పై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా వాష్ కోఆర్డినేటర్ షణ్ముఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు పారిశుధ్య మరియు పరిశుభ్రత అంశాలపై ప్రజల్లో అవగాహన త్వరితగతిన కలగాలని,కరోనా వ్యాప్తి పెరుగుతున్న ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి కచ్చితంగా ప్రజలు ఆరోగ్య అలవాట్లు పాటించాలని,అలాగే సంఘ సమావేశాలలో వాష్ అలవాట్ల గూర్చి ఒక అజెండా పాయింట్ లాగా పెట్టుకొని సభ్యులకు వాష్ అలవాట్లను పాటించేలా ప్రోత్సహించాలని వారు తెలిపారు. అనంతరం ఏపియం అంబమ్మ మాట్లాడుతూ శుభ్రమైన నీరు,సక్రమమైన మరుగుదొడ్ల వాడకం మరియు హ్యాండ్ వాష్ అలవాట్ల వల్ల అనారోగ్యాలు బారినపడరని,ఈ విషయాల పట్ల సంఘాలలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు.అనంతరం ఏరియా కోఆర్డినేటర్ దేగలయ్య మాట్లాడుతూ వాష్ కోసం ఎవరైనా సభ్యులు అప్పు అడిగితే తప్పకుండా ఇవ్వాలని అంతర్గత అప్పులు వాష్ అవసరం ఉన్న వారికి తప్పకుండా ఇవ్వాలనివారు తెలిపారు. స్వచ భారత్ ద్వారా ప్రతి ఒక్కరు ఇంటిదగ్గర మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని వారన్నారు. అలా నిర్మించుకోవడం వల్ల అందరు ఆరోగ్యం ఉంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు,అకౌంటెంట్,విఓఏలు, విఒ ఓబి అన్ని గ్రామాల మహిళా సంఘ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదాన గొప్పది

విశాలాంధ్ర - డోన్ : అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని డోన్ ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్. సుంకన్న అన్నారు. డోన్ పట్టణానికి చెందిన అసిస్టెంట్ మార్కెట్ సుపర్ వైజర్ ఏ. రామకృష్ణ కుమారుడు మహేష్, లక్ష్మీ దంపతుల కుమా రుడు విర్షిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంగాల సుంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవకుగుణాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. దాచిన సొమ్ములో కొంత భాగాన్ని సేవా

కార్యక్రమాలకు వినియోగిస్తే అందులో ఉన్న సంతృప్తి మరేదాంట్లో ఉండదన్నారు. కావున ప్రతి ఒక్కరు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రికి ఇతర మండలాల నుంచి పెద్ద ప్రజలు వస్తుంటారని.... వారికి భోజనం కల్పించడం హర్షణీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మిగత వారు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు రాము,మధు, చంద్ర, సురేష్, యోగ పాల్గొన్నారు.

తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బి.ఉప్పులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బి. తాడపత్రి గ్రామానికి చెందిన బాధితురాలు జె.లక్ష్మీదేవికి వైయస్సార్ బీమా కింద తక్షణ సహాయాన్ని ఎంపీడీవో సుబ్బరాజు బుధవారం అందజేశారు. సర్పంచ్ ఈశ్వరయ్య, మండల ఉపాధ్యక్షులు ఎస్ వెంకట కృష్ణారెడ్డిలతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈనెల 27వ తేదీ రాత్రి జింకల శ్రీనివాసులు మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం అతని భార్య లక్ష్మీదేవికి రూ.10000ల తక్షణ సహాయాన్ని అందజేశారు.వైయస్సార్ బీమా మిగిలిన మొత్తాన్ని త్వరలోనే బాధిత కుటుంబానికి అందజేస్తామని తెలిపారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నంద్యాల జిల్లా, కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నందు పీసీసీ డిలేట్ మసూల్దార్ ఫరూక్, నంద్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. 1966లో భారత దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ, గరీబి హటావో, 20 సూత్రాల కార్యక్రమం వంటి పథకాలను సమర్థవంతంగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఈ కార్యక్రమంలో యస్సి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కరాటే బాలకృష్ణ, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ మసూల్దార్ అబ్దుల్ రహమాన్,యస్సి సెల్ నంద్యాల జిల్లా సెక్రటరీ కుమారి, చాబోల్ మాక్బుల్, మొహమ్మద్ రఫీ, మొహమ్మద్ ఖాసీం, సీనియర్ నాయకులు అహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

ధర్మారెడ్డికి ప్రముఖుల పరామర్శ

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : పుత్ర వియోగంతో బాధపడుతున్న తిరుమల

తిరుపతి దేవస్థానం ఈవో, ఐఏఎస్ అధి కారి అధికారి ధర్మారెడ్డిని కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పారుమం చాల గ్రామానికి చేరుకొని పరామర్శించి ఓదార్చారు. వీరితో పాటు ఎమ్మెల్యే మాజీ మంత్రి అనిల్కుమార్యాదవ్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలేష్ రావు చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ధర్మారెడ్డి దంపతులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

గాయపడ్డ జెఎల్ఎంను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పోల్పై విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదవశాత్తు గాయపడ్డ మండల కేంద్ర ంకు చెందిన జూనియర్ లైన్మెన్ వెంకట సుభాష్ ను బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం పరామర్శించారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ,మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డిలతో కలిసి సుభాష్ ఇంటికి వెళ్లి ప్రమాదానికి గల కారణా లను ఆయన అడిగి తెలుసుకున్నారు. వైకాపా గ్రామ నాయకుడు వెంకట సుబ్బయ్య కుమారుడైన సుభాష్ ఈనెల 26వ తేదీన బెలుమ్ గ్రామం దగ్గర విద్యుత్ పోలి ఎక్కి మరమ్మత్తు చేస్తుండగా పోల్ విరిగివడడంతో చెయ్యికి ప్యాక్చర్ అయి గాయపడ్డాడు. చికిత్సానంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు.

హౌసింగ్ లబ్ధిదారులకు ఐదు టన్నుల ఇసుక ఇవ్వాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని కొణిదెల రోడ్డు నందు ఉన్నటువంటి జగనన్న హౌసింగ్ లబ్ధిదారులకు ఐదు టన్నుల ఇసుక ఇవ్వాలని సిపిఐ జిల్లా

నాయకులు రఘురాం మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం జగనన్న కాలనీనీ సందర్శించి లబ్ధిదారులతో సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ లబ్ధిదారునికి 5 టన్నుల ఇసుక ఇవ్వాల్సి ఉండగా కేవలం నాలుగు టన్నులు మాత్రమే ఇసుక ఇస్తున్నారన్నారు. ఇదేమని హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ని అడుగగా లబ్ధిదారుల పైన, ట్రాక్టర్ల డ్రైవర్ల పైన బెదిరింపులకు పాల్పడుతున్నాడనారు. కాబట్టి తక్షణమే ఇక్కడ ఉన్నటువంటి వర్క్ ఇన్స్పెక్టర్లను స్పెండ్ చేయాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జగనన్న కాలనీలో ఉన్నటువంటి నిజమైన లబ్ధిదారులకు ఐదు టన్నుల ఇసుక ఇచ్చే విధంగా న్యాయం చేయాలనీ కోరారు.

భారీ అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో బుధవారం ఓ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పెట్రోల్ తెచ్చిన తంట అమ్మకాలకు తెచ్చిన పెట్రోల్ డబ్బాలో ఉన్న పెట్రోల్ వలన ఇంట్లో నుంచి గ్యాస్ లీకేజీ కావడంతో మంటలు రావడంతో ఇంటి పక్కల ఉన్న రాముడు ఇండ్లు కూడా పూర్తిగా దగ్ధం కావడం జరిగింది.షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణం అని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామ ప్రజలు చుట్టుపక్కల వారు సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదంలో యాభై వేలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా దుకాణంలో ఉన్న యజమాని కురుమయ్యకు తీవ్ర గాయాలు కావడంతో కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ప్యాపిలి : మండల కేంద్రమైన ప్యాపిలిలో బుధవారం హైవే రోడ్డు పెద్దమ్మ దాబా దగ్గర రోడ్డు ప్రమాదంలో గిరిధర్ వయసు 47 అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గిరిధర్ బేతంచెర్ల మండలం రంగాపురం గ్రామానికి చెందినవాడు. ఆయన ద్విచక్ర వాహనంలో రంగాపురం నుంచి వెంకటనాయన పల్లెకు దేవరకు వెళ్లాడు. దేవర ముగించుకొని తిరిగి అనంతపురం కు బయలుదేరి ప్యాపిలి మార్గమధ్యలోకి రాగానే పెద్దమ్మ దాబా దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పిడంతో గిరిధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడకి భార్య, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. భార్య సుగుణావతి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ నాగరాజు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : రబీ సీజన్లో సాగు చేసిన పంటలపై మాండస్ తుఫాన్ ప్రభావం ఎక్కువగా చూపి పంటలకు వైరస్ తెగులు ఆశించి పంటలను తొలగించిన రైతులను గుర్తించి ఆదుకోవాలని మండల అధ్యక్షురాలు బుడ్డ భాగ్యమ్మ వ్యవసాయ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఏఈఓ వెంకటేశ్వరరెడ్డి

మాట్లాడుతూ రైతులు రబీలో 30000 ఎకరాల్లో చినగా వివిధ రకాల పంటలు సాగు చేశారని ఈక్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని సభ్యులను కోరారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో పంటలను తొలగించే పరిస్థితి నెలకొన్న ఈ క్రాప్ బుకింగ్ లో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రధాన పంటగా శనగను ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తారని, తెగుళ్ల ప్రభావంతో దిగుబడులు భారీగా తగ్గే ప్రమాదం ఉందని, ప్రభుత్వ నుండి నష్టపరిహారం అందేలా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. వైద్యాధికారి రమేష్ చంద్ర బాలాజీ మాట్లాడుతూ కరోనా మరోసారి ప్రబలే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. హౌసింగ్ డిఇ నాగరాజు మాట్లాడుతూ నియోజవర్గంలో 6902 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను మొదలు పెట్టలేదని, వీరంతా జనవరి మొదటి వారంలోగా నిర్మాణాలు ప్రారంభించక పోతే అనుమతులు రద్దు చేస్తామని వెల్లడించారు. ఉయ్యాలవాడ మండలంలో సర్వాయిపల్లె, ఇంజెడు, ఆర్.పాంపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లో గృహాలు నిర్మించుకునేందుకు 278 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని ధరణి, ఏపీఎం శేఖర్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు రామకృష్ణారెడ్డి, ప్రణీత్ కృష్ణ, ఏఈ గురప్ప, ఎంఈఓ అనురాధ, ఏపీఓ రవి ప్రకాష్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుక్కలు బాబోయ్ జాగ్రత్త...!

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : మండలంలోని తరిగొప్పుల గ్రామంలో కుక్కలు విహారం చేస్తూ ప్రజలకు దడపలు పుట్టిస్తున్నాయి. గ్రామంలోని వీధులలో విటి బెడదతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ప్రజలు భయంతో బయటికి రాలేనీ పరిస్థితి నెలకొంది అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామంలో కుక్కల సంచారం అధికంగా ఉండడంతో స్థానిక ప్రజలు భయం దోలనకు గురవుతున్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా వీధిలో సంచరించడంతో ఒక్కరు కూడా బయటికి వెళ్లడానికి భయంతో వనీకి పోతున్నారు. మరి ముఖ్యంగా రాత్రి వేళలో బైకులపై వెళుతుంటే అవి వెనకంబడి వెంబడించుచు గాయపరుస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. బైకులపై వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. మరి వీధిలో అవసరాల నిమిత్తం

బయటికి వెళ్లాలంటే కుక్కలు చూసి భయపడి పోతున్నారు.దాదాపు గ్రామంలో 9 5 మందికి పైగా కుక్కకాటుకు గాయపడ్డారని ప్రజలు వాపోతున్నారు. మంగళవారం చాంద్ భాషా అనే వ్యక్తి డిష్వారు వేయడానికి అన్ని నడుచుకుంటూ వెళుతుంటే వీధి కుక్కలు అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. గ్రామంలో తిరగాలంటే ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న కుక్కల బెడదను కట్టడికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

ఎలక్షన్లపై ఇంట్రెస్ట్ లేదు ఎమ్మెల్యే ఆర్థర్

విశాలాంధ్ర - కొత్తపల్లి : నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ మరోసారి నోరు జారారు. గతంలో వర్గ విభేదాల నేపథ్యంలో పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించి వార్తల్లోకెక్కిన ఎమ్మెల్యే ఈ సారి ఎన్నికల్లో నిలిచేందుకు ఇంట్రెస్ట్ లేదని సంచలన వ్యాఖ్యలు చేసి మరోమారు నోరు జారారు. అందుకు కొత్తపల్లి మండల కేంద్రం వేదికైంది. బుధవారం మండల కేంద్రంలో రెండో రోజు చేపట్టిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులనుద్దేశించి ఎమ్మెల్యే తాను ఈ సారి ఎలక్షన్ లో పోటీ చేసేందుకు ఇంట్రెస్ట్ లేదని మాట్లాడడం పలువురిని విస్మయానికి గురి చేసింది. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చేయడం అందరి బాధ్యతన్నారు. అందులో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వాలంటీర్లు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. పార్టీలో ఎవరున్నా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మన కర్తవ్యమన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పని చేయాలని

సూచించారు. మండల కేంద్రంలో రహదారులు సరిగా లేకపోవడం, డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర సమస్యలున్నాయని, తాను కూడా స్వయంగా పరిశీలించానన్నారు. వీటి అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అధికారులు ప్రజల పట్ల సానుకూల ధృక్పథంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ కరప్రతాలు అందజేస్తూ ప్రభుత్వం చేపట్టిన పనుల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరీ, డీటీ మనోహర్, ఏపీఎం పుల్లయ్య, ఈఓఆర్డీ శ్రీనివాస నాయుడు, వైసీపీ మండల నాయకులు రఫీ, ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్ కుమార్, మండల నాయకులు పరశురాం, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

భూములను లాక్కునేందుకు ప్రయత్నాలు...!

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాలోని నంద్యాల మండలం చాబోలు

గ్రామంతో పాటు మరికొన్ని గ్రామాలను ఇండస్ట్రియల్ ఏరియాగా ప్రకటించి రైతుల భూములను బలవంతంగా అతి తక్కువ ధరలకు భూములను దోచేందుకు చేస్తున్న కుట్రను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ జి సోమన్న వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. నంద్యాల జిల్లాలో బడా భూస్వాములు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నా పట్టించుకోకుండా ఇండస్ట్రియల్ ఏరియా పేరుతో రైతులు పండిస్తున్న పంట భూములను కారు చౌకగా కోనేందుకు చేస్తున్న ప్రభుత్వ దోపిడీని ఆపాలని కోరారు. నంద్యాల జిల్లాలో ఏ భూమిని స్వాధీనం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంగా రైతులకు అండగా ఉంటూ వారు చేసే న్యాయ పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

సీఎం సహాయ నిధి పంపిణీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని కేరళ ఫరీదా అను మహిళ కు

వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయల నిధిని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం బాధిత మహిళలకు బుధవారం అందజేశారు.వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీ, 104, ఫ్యామిలీ డాక్టర్, సీఎం రిలీఫ్ ఫండ్, సహాయ నిధి, తదితర పథకాల ద్వారా పేదలను సిఎం ఆదుకుంటున్నారని శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. శిరివెళ్ల గ్రామంలోని రెండవ సచివాలయం పరిధిలో గ్రామ వార్డు వాలంటరీ నాయక్ జాఫర్ హుస్సేన్ అధ్యక్షతన రెండు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిని కేరళ ఫరీదా కు అందజేయడం జరిగిందన్నారు. గౌరవ ఎంఎల్సి గంగుల ప్రభాకర్ రెడ్డి గారు ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైనట్లు ఎంపీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ నాయకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పరిశీలిన

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో ఇండ్ల

నిర్మాణాలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం పరిశీలించారు.జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డిలతో కలిసి అయన ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. కాలనీలో విద్యుత్తు, సిసి రోడ్లు, త్రాగునీరు తదితర మౌలిక సౌకర్యాలకల్పనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ జగనన్న కాలనీలతో కొత్త గ్రామాలె తయారవుతున్నాయని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తున్నదని తెలిపారు. వైకాపా ప్రభుత్వం పేదలకు నూతన ఇండ్లను నిర్మిస్తూ అభివృద్ధి పనులు చేస్తుంటే టిడిపి అడుగడుగున అడ్డుకుంటున్నదని ఆరోపించారు. బనగానపల్లి పట్టణంలో 3400 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను ఇవ్వకుండా టిడిపి నాయకులు కోర్టుకెళ్లి అడ్డుపడ్డారన్నారు. పేదల ఉసురు ఊరికే పోదని టిడిపి నాయకులకు తగులుతుందని అన్నారు. జగనన్న కాలనీలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తామని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. వీరి వెంట తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజు, నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రంలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తుందని ఎంఈవో అనురాధ, ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలియజేశారు.చాగలమర్రి పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం ఎస్టీయూ మండల అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 2023సంవత్సర క్యాలెండర్,డైరీలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ ఉపాధ్యాయ సేవలో ముందుంటుందన్నారు. సాంకేతిక కమిటి రాష్ట్ర కన్వీనర్ నాగేంద్ర కుమార్, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్, ప్రసాదు, జయరాజు, జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఖాధర్, జిల్లా కోకన్వీనర్ ఉస్మాన్, నాయకులు సుబ్బారావు, శేషాద్రి, నరసింహులు, నారాయణరెడ్డి, సురేషప్ప,మునయ్య పాల్గొన్నారు.

టిడిపి ఏమ్మెల్సీని గెలిపించండి

విశాలాంధ్ర - వెలుగోడు : పశ్చిమ రాయలసీమ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి రామ గోపాల్ రెడ్డి తరుపున వారి కుమారుడు సాయి శ్రీనివాస రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వెలుగోడు మండలంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మోత్కూరు, బోయ రేవుల గ్రామాల్లో , వెలుగోడు లోని లిటిల్ ఏంజిల్స్ స్కూల్స్ గవర్నమెంట్ ఆఫీస్ లో ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల నాయకులు వెలుగోడు టిడిపి టౌన్ ప్రెసిడెంట్. ఖలీల్ ఖాన్. హిదాయత్ అలీ ఖాన్. మాజీ సర్పంచ్ కలాం. రామానాయుడు. భూపాల్ చౌదరి. రమణారెడ్డి. హుసేను సాహెబ్. రమణ తదితరులు పాల్గొన్నారు

పింఛన్ల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : నియోజవర్గంలో పింఛన్లు తొలగింపు నిర్ణ

యాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని సీపీఐ జిల్లా సమితి సభ్యులు డి శివ,బాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వృద్ధాప్య,వితంతు, ఒంటరి మహిళా, దివ్యాంగ పెన్షన్లను అవ్వ,తాత అంటూ ముద్దు ముద్దుగా పిలుస్తూనే పుట్టినరోజున కేక్ కట్ చేసినంత తేలికగా అడ్డుగోలు నిబంధనలతో పెన్షన్ లో కోత పెట్టేశారు విమర్శించారు. పాత పెన్షన్లలో భారీ కోత విధిస్తూ కొత్తగా 2.5 లక్షల పింఛన్లను మంజూరు చేశామని గొప్పలు చెబుతున్నారు ఎద్దేవచ్చేశారు.ఈ తొలగింపు ప్రక్రియ ఆపకపోతే నియోజకవర్గంలో బాధితులు అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున సీపీఐ తరపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ్ రాముడు, సీపీఐ నాయకులు ఖాదర్, హొటల్ రాముడు, కులాయి స్వామి మహిళా సమైక్యరాలు రామ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమం

విశాలాంధ్ర-రుద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ

పథకాలను ప్రతి గడపకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి అన్నారు. బుధవారం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని బెస్త కాలనీ, బొరుగుల పేట కాలనీలలో ఎమ్మెల్యే గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయన ప్రతి గడపకు తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అలాగే కాలనీలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈయన వెంట పుట్టాలమ్మ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, సర్పంచి విజయలక్ష్మి ,బ్రహ్మం,హరి నారాయణ,మహేష్ పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : దొర్నిపాడు మండల విశ్వబ్రాహ్మణ సంఘము అధ్యక్షుడు వడ్ల గురుమూర్తి ఆచారి (55) బుధవారం ఆటో ఢీకొనడంతో మృతి చేందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉదయం వాకింగ్ చేస్తూ ఇంటికి తిరిగి వస్తుండగా కోవెలకుంట్ల నుంచి వస్తున్న ఆటో పొగ మంచు కారణంగా కనబడకపోవడంతో గురుమూర్తి ని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమై అక్కడక్కడే మృతి చేందాడు. ఈ సంఘటనలో మరో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. **పలువురు సంతాపం :** గురుమూర్తి ఆచారి మృతి పట్ల రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్, వైసిపి నాయకులు కాకునూరు మనోహర్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి లు సంతాపం తెలిపారు. అలాగే తాలూకా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సంతాపం తెలిపారు.

విద్యార్థులు రతన్ టాటాను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వ్యాపారవేత్త

రతన్ టాటా ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కెవి సుబ్బారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో రతన్ టాటా జన్మదిన వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పద్మభూషణ్, పద్మ విభూషణ్ తోపాటు ఎన్నో ప్రతిష్టాత్మకమైన అనేక అవార్డులను అందుకున్న గొప్ప మానవతా విలువలు కలిగిన వ్యాపారవేత్త రతన్ టాటాను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారతదేశంలో టాటా చేస్తున్న సమాజ సేవలను అందరూ తెలుసుకోవాలన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలిగే ఆలోచన విధానాన్ని విద్యార్థులు రతన్ టాటా నుండి నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, దేశ్ పాండే ట్రస్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 29, డిసెంబర్ 2022

ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థకు సంబంధించిన మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగన్నాథ గట్టు పై ఉన్న ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ కు సంబంధించిన మౌలిక వసతుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జగన్నాథ గట్టు పై ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ మీటింగ్ హాల్‌లో ఆ విద్యా సంస్థకు సంబంధించి అవసరమైన ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు..సమీక్షలో ఐఐఐటి డిఎం డైరెక్టర్ డివిఎల్ఎన్ సోమయాజులు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, ఐఐఐటీడీఎం రిజిస్ట్రార్ కె.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఐఐఐటిడిఎం డైరెక్టర్ డివిఎల్ఎన్ సోమయాజులు తమ విద్యా సంస్థ కు అవసరమైన భూమి, కాంపౌండ్ వాల్ నిర్మాణం, నీటి సరఫరా, విద్యుత్, గార్బేజ్ కలెక్షన్ తదితర సమస్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఐఐఐటిడిఎంకు అదనంగా మరో 38ఎకరాల భూమి కేటాయింపు చేసేందుకు ప్రభుత్వానికి అలియనేషన్ ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. విద్యా సంస్థ భవన సముదాయం చుట్టూ 4 కిలోమీటర్ల పొడవుతో చేపడుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి డిఈ విజయ భారతిని కలెక్టర్ ఆదేశించారు. ఎన్‌హెచ్ 44నుంచి ఐఐఐటీడిఎంకు ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డు పాడైపోయిందని తద్వారా డబుల్ రోడ్‌ను వేయాలని డైరెక్టర్ కోరారు. అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయని, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో మాట్లాడి త్వరితగతిన రోడ్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ తెలిపారు. ఐఐఐటీ డిఎం పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న సర్కిల్ వద్ద ఉన్నరోడ్‌వక్కనకలెక్టర్, డైరెక్టర్ మొక్కలు నాటారు.

తెలుగు యువత డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పత్తికొండ : తెలుగు యువత 2023 నూతన సంవత్సరం డైరీని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, నలకదొడ్డి మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్ మంగళవారం రాత్రి హైదరాబాదులో జూబ్లీహిల్స్ లోని నారా లోకేష్ స్వగృహం నందు కలవడం జరిగింది. ఈ సందర్భంగా బత్తిన లోకనాథ్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి కేఈ.శ్యాంబాబు గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. పత్తికొండ నియోజకవర్గం లో వైకాపా అరాచకాలను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జనవరి 27 నుండి ప్రారంభమయ్యే నారా లోకేష్ పాదయాత్రకు తెలుగు యువత సన్నద్ధంగా ఉన్నట్లు లోకేష్‌కు తెలిపారు.

హంద్రీనివా నీటిని మార్చి ఆఖరు వరకు ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : హంద్రీనివా నీటిని మార్చి ఆఖరు వరకు నీరు అందించాలని లేనిపక్షంలో రైతులకు అండగా నిలిచి ఉద్యమాలు చేస్తామని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో టీడీపీ కర్నూలు, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరువెంకటరెడ్డిలతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కర్నూలు జిల్లా పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. అన్ని వనరులు ఉన్నా పరిశ్రమలు రాక, పెండింగ్‌ప్రాజెక్టులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వలన జిల్లా ఆర్థికంగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. గత ప్రభుత్వం జీఓ విడుదల చేస్తే ఈ ప్రభుత్వం అమలు చేయకుండా అన్యాయం చేసిందన్నారు. వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదని పరిశ్రమలు అన్నీ తెలంగాణాకు తరలిపోతున్నాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అరాచకపాలనపై ప్రజలు విసిగి పోయారని విమర్శించారు. ఎమ్మెల్యేలు గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయలు సంపాధించుకుంటున్నారని ఇసుక, మద్యం,భూములు ఖబ్జా చేయడంపైనే దృష్టిసారించారన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజల ఓట్లు కొనుగోలు చేయవచ్చనే భ్రమలో వైసీపీ ఉందన్నారు. పంచాయతీ నిధులు కేంద్రం మంజూరు చేస్తే రాత్రికి రాత్రే నిధులు డ్రా చేస్తున్నారని ఆరోపించారు. పనులు చేయడానికి పంచాయతీ సర్పంచ్‌లకు నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో 175 సీట్లు మేమే విజయం సాధి స్తామని వైసీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారి ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెపుతారన్నారు. 2024 ఎన్నికలో టీడీపీ అధికారంలోకి రావడం ఖామని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ప్రజలు చంద్రబాబునాయుడు బహిరంగ సభలకు పెద్దఎత్తున తరలి వస్తున్నారని, బాబు బహిరంగ సభలకు వచ్చే జనప్రవాహాన్ని చూసి వైసీపీ నేతల గుండేల్లో గుబులు మొదలైందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సోమిశెట్టి నవీన్, పెరుగు పురుషోత్తం రెడ్డి,రవికుమార్, హనుమంతరాయచౌదరి, నాగేంద్రకుమార్,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచరుల హల్ చల్

విశాలాంధ్ర - పత్తికొండ : మద్దికేర - పత్తికొండ నియోజకవర్గం మద్దికేర మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఊరి దేవర సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి దేవర వేడుకలకు హాజరు కావడం జరిగింది. అగ్రహారం దేవరకు గ్రామ బందు వర్గం, చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది. ఎమ్మెల్యే శ్రీదేవి కాన్వాయ్‌కి కొంతమంది యువకులు అడ్డు వచ్చారన్న నెపంతో, పత్తికొండకు చెందిన ఎమ్మెల్యే అనుచర వర్గం దేవరకు వచ్చిన యువకులపై ఇటుక పెల్లెలతో దాడి చేయగా, రక్త గాయాలు కావడం జరిగింది. గాయపడ్డ యువకులను చికిత్స నిమిత్తం 108అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

ఎస్సీ హాస్టల్‌ను ప్రారంభించండి

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుందలో 30 లక్షలతో నిర్మించిన ఎస్టీ హాస్టల్ పక్కభవనం మెరుపయంగా ఉన్నదని వెంటనే ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ మాట్లాడుతూ మండలంలో నిరుపేద యసి విద్యార్థులు విద్యను నోచుకోలేక ఇంటి వద్ద ఉంటున్నారని ఎస్సి హాస్టల్ ప్రారంభిస్తే విద్యలో రాణిస్తారని అన్నారు. మండలంలో ఎస్సీ హాస్టల్ అందుబాటులో ఉంటే విద్యాభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. ఎస్టీ హాస్టల్ లేక విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లలేక చదువులకు స్వస్తి పలుకుతున్నారని వాపోయారు. స్పందించిన సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ విచారించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఏఐఎస్ఎఫ్ మండలకార్యదర్శి సతీష్ కుమార్, అధ్యక్షుడు కాకి, గాది లింగ పాల్గొన్నారు.

కర్నూలు నందు న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎస్.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి సి. హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కర్నూలు నందు నిర్వహించడమైనది, ఈ సదస్సులో కార్యదర్శి సి. హెచ్. వెంకట నాగశ్రీని వాసరావు మరియు టి.కేశవ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, కర్నూలు వారు ప్రీ అరెస్టు, అరెస్టు అండ్ రిమాండ్ దశలో న్యాయ సేవల లభ్యత, ఉచిత న్యాయసహాయమునుగురించితెలియజేశారు.సిఐఎస్.ఐఏఎస్‌ఐలుపాల్గొన్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న వరి నాట్లు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో ఎల్ఎల్‌సీ దిగువ కాలువ బోరుబావులు కింద ఉన్న భూముల్లో రైతులు వరి పంటల ను ముమ్మరంగా నాటారు. రబీ సీజన్ పంటలైన వరి,జొన్న,సజ్జ, వేరుశనగ,మొక్కజొన్న పంట లను రైతులు భూముల్లో వేశారు. రబి సీజన్లో వేసే వరి పంట కోసం ఎకరాకు పదివేల రూపాయలు ఖర్చువస్తుందని రైతులు పేర్కొన్నారు. సెంటు వరి నారు 2000 రూపాయలు పలుకుతుందని ఎకరా భూముల్లో వరి నాటు వేయడానికి కూలీలు 4000 తీసుకుంటు న్నారని ఫడ్లింగ్ లెవెల్ బ్లేడ్ తదితర పనులకు 6000రూపాయలు ఖర్చు వస్తుందని రైతులు పేర్కొన్నారు. కాలువలో నీరు సమృద్ధిగా ఉండడంతో రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి వరి నాట్లను కొనుగోలు చేసి భూముల్లో నాటుతున్నారు వరి నాట్ల పనుల్లో రైతులు బిజీబిజీగా ఉన్నారు. కోత దశలో మిరప పంటను రైతులు కోసి మిరప పంటను అమ్మకానికి కర్నూలు, గుంటూరు,కర్ణాటక రాష్ట్రంలోని బాదుగ పట్టణానికి వాహనాల్లో తీసుకు వెళుతున్నారు. పత్తి ఏరవేత వరి నాట్లు మిర పకోతలకు కూలీలు దొరకతీవ్ర ఇబ్బంది పడుతున్నామని రైతులు తెలిపారు.

స్వీపర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్పర్సన్ శాంత, కౌన్సిల ర్లకు, మున్సిపల్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.అజయ్ బాబు మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా మున్సిపల్ పాఠశాలల్లో స్వీపర్లుగా పనిచేస్తున్న వారికి కేవలం రూ.4వేలు చాలీచాలని జీతాలతో పని చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని, ఉద్యోగ భద్రత కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికా రులపై ఉందని అన్నారు. జీవో నెంబర్ 24 ప్రకారం నాన్ టీచింగ్ సిబ్బందికి, సూపర్ స్కూల్ మున్సిపాలిటీ పరిధిలోని జీతాలు చెల్లించాలని ఆదే శాలు ఉన్నప్పటికీ అధికా రులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు స్వీపర్ల సమస్యపై దృష్టి సారించి వారికి చెల్లించాల్సిన జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నాయకులు ఓబి నాగరాజు, హుసేని, ప్రకాష్, కల్లుబావి రాజు పాల్గొన్నారు.

హుండి లెక్కింపు

విశాలాంధ్ర-మంత్రాలయం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి హుండి లెక్కింపు డిసెంబర్ నెల కుగాను రెండు కోట్ల 76,82,600 రూపాయలు వచ్చినట్లు శ్రీమట్టం మేనేజర్ ఎస్ కే శ్రీనివాస రావు విలేకరుల సమావేశంలో తెలిపారు.

మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో చూస్తు వుండిపోయిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర - ఆదోని : 2023-24వ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశంలో కొంత మంది కౌన్సిలర్లకు అర్థంకాక చూస్తు వుండిపోయారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన 2023- 24 బడ్జెట్ అంచనా,31అంశాలపై సాధారణ సమావేశం జరిగింది. 2022-23వ సవరించిన బడ్జెట్ అంచనాలు, 2023-24 సంవత్సరం బడ్జెట్ అంచనాలను ప్రవేశపెట్టారు.2023-24కి గాను పురపాలక సంఘం ఆదాయం రూ.41. 59కోట్లు, ఫిఫ్టీన్ ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ కమీషన్, అమృత్ పథకం తదితర ప్రభుత్వం ద్వారా రూ.17.70కోట్లు కాగా రూ.59.29కోట్ల ఆదాయం వుండ వచ్చిన అంచనా వేయడం జరిగింది. సాధారణ ఖర్చులు కార్యాలయాల మెయింటె నెన్, పరిపాలన తదితర ఖర్చులు రూ.26.92కోట్లు కాగా, రోడ్లు, డ్రైనేజీలు, కాంపౌండ్‌వాల్స్, ప్రభుత్వ పథకాలు తదితర ఖర్చులు రూ.30. 78కోట్లు కాగా రూ. 57.70కోట్లు ఖర్చు అవుతోందని అంచనా వేయడం జరిగింది. 2022-23వ సంవత్సరానికి గాను మిగులు బడ్జెట్39.28కోట్లు అంచనా వేయగా, 2023 -24వ సంవత్సర ఆదాయం రూ.59.29కోట్లు అంచనా వేయగా మొత్తం 2023 -24 బడ్జెట్ అంచనా రూ.98.57 కోట్లు వేయడం జరిగింది. బడ్జెట్ సమావేశాలపై కౌన్సిలర్‌లకు అవగాహన లేకపోవడంతో లక్షలు, కోట్లు అని కౌన్సిల్‌లో అజెండాను చదువుతుంటే పేజీలు తిప్పడమే వారి పనిగా వుందని చెప్పవచ్చు. బడ్జెట్ యొక్క ముఖ్య సారాంశమైన ముందుగా కౌన్సిలర్‌లకు మున్సిపల్ కమీషనర్ వివరించి వుంటే బాగుండేదేమో. జరిగిన సాధారణ సమావేశంలో మొదటి అంశంలో బహిరంగ వేలం వేయకుండ, ఎలాంటి పత్రిక ప్రకటన ఇవ్వకుండ నూతనం నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో నాలుగు షాపు రూములను ఎలా కేటాయిస్తారని కౌన్సిలర్ బాలాజీ అధికారులను ప్రశ్నించారు. అధికారులు కౌన్సిలర్‌కు జవాబు ఇవ్వలేకపోవడంతో ఏదో గూడుపుటాని జరిగిందని కొంత మంది కౌన్సిలర్లు మాట్లాడుకున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు కేటాయించడంలో ఒక రెవెన్యూ ఇన్ స్పెక్టర్ చేతివాటం వుందని, అక్రమ వసూళ్లకు పాల్పడ్డాడని కౌన్సిలర్లు గుసగుస లాడుకున్నారు. కౌన్సిలర్‌లకు కనీసం అజెండాను కూడ పంపడం లేదని, కనీసం రిజిష్టర్‌లో సైనా సంతకాలు చేసేందుకు కౌన్సిలర్ల పేర్లు కూడ సరిగా రాయకపోతే ఎలా అని 37వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు నరసింహులు, గౌస్, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జీఎంఈ నాగభూషణంరెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, మున్సిపల్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, అకౌంట్ ఆఫీసర్ లక్ష్మీ, డీఈలు రాజు నాయక్, చలపతి, ఏఈలు మదన్‌కుమార్, కృపాకర్, ఆర్‌ఓ అస్లాంబాష పాల్గొన్నారు.

పేద ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం

విశాలాంధ్ర - గోనెగండ్ల : బడుగు బలహీన వర్గాల పట్ల సిపిఐ అండగా ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శి అలువాల నాగప్ప, అన్నారు. సిపిఐ 98వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం గోనెగండ్ల మండల పరిధిలోని అలువాల గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి అలువాల నాగప్ప జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. 98వ వార్షికోత్సవం సందర్భంగా మిఠాయిలు పంపిణి చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్య ఆవసర సరుకుల ధరలు చుక్కలు చూపు తున్నాయి అన్నారు. ప్రజా సమస్యల పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సీపీఐ నాయకులు,హనుమంతు, నరసింహ,రంగన్న, వెంకటేష్, మద్దిలేటి, రాజు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపట్టాం

విశాలాంధ్ర- హొళగుంద : అందరి సహకారంతో గ్రామాభివృద్ధి చేపట్టామని సర్పంచ్ వనమ్మ అన్నారు. నేరానికిలో బుధవారం గ్రామ అభివృద్ధి ప్రణాళిక పై గ్రామసభ సర్పంచ వనమ్మ అధ్యక్ష తనలో జరిగింది. గ్రామ సభలో ఆర్డిటి కాలనీలో డ్రైనేజీ సిసి రోడ్లు దళిత కాలనీలో మంచినీటి పైపు లైన్ నిర్మాణం బస్టాండ్ ఏరియా కాలనీలో సీసీ డ్రైనేజ్ నిర్మాణానికి చర్యలు చేపడతామని అన్నారు .రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,దేవరగట్టు స్వామి ఆలయ కమి టీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు ఇన్చార్జ్ గుమ్మ నూరు నారాయణస్వామి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టామని స్పష్టం చేశారు. గ్రామ సభలో వార్డు మెంబర్లు గ్రామ సచివాల సిబ్బంది వాలంటీర్లు గ్రామ కార్యదర్శి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్య,వైద్య,ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు

విశాలాంధ్ర-మంత్రాలయం : భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని,విద్యా,వైద్యం,ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి అన్నారు. మంత్రాలయంలో తాలూకా సమావేశం ఏర్పాటు చేశారు.మాట్లాడుతూ యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను,దేశభక్తి లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని నెలకొల్పడానికి అఖిలభారత యువజన సమాఖ్య నిరంతరము కృషి చేస్తుందని వారు అన్నారు. దేశం కోసం ప్రాణార్పణ చేసిన సర్దార్ భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతా రామరాజు ఆశయ సాధనకు వారి స్పూర్తితో 1959 మే 3 తేదీన ఢిల్లీలో ఆవిర్భ వించిందని 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కోసం పోరాడి విజయం సాధించిందిన ఘనమైన చరిత్ర సొంతమని. కుల, మత, విచ్ఛిన్నకర వాదులకు ఎదురొడ్డి నిలిచింది. అంటరానితనం, సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాలకు, వ్యతిరేకంగా అలాగే యువతను పెడదోవ పట్టిస్తున్న మద్యపానం, అశ్లీల సాహిత్యం, అర్ధనగ్న సినిమాలకు వ్యతిరేకంగా "క్విట్ అశ్లీలత" పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తుందని వారు తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్యల పరి ష్కారం కోసం నిరుద్యోగ యువతతో సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షలకు పైబడిన ఉద్యోగాలను భర్తీ చేయాలని పోరాటాలను నిర్వహించాలని యువతకు పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక : సమావేశం అనంతరం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షులు జాఫర్ ఉపాధ్యక్షులుగా జీవన్,రహిమాన్, నరేష్ ప్రధాన కార్యదర్శిగా ఎం.రాజు సహాయ కార్యదర్శులుగా మహేష్, సుదర్శన్, థమాస్, రాజు లను ఎన్నుకున్నారు. సిపిఐ తాలూకా కార్యదర్శి భాస్కర్ యాదవ్, మాజీ ఎఐవైఎఫ్ నాయకులు వీరేష్ గౌడ్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రస్తుత జిల్లా ఉపాధ్యక్షులు చాంద్, వెంకటేష్ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, థమాస్ పాల్గొన్నారు.రాజును ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం హయాంలో నష్టపోయిన ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో ఎస్సీలు ఎటువంటి అభివృదికి నోచుకోలేదని, వివిధ కార్పొరేషన్‌లకు నిధులు కూడా విడుదల చేయడం లేదని మాజీ ఎంపీ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ విమర్శించారు. బుధవారం నగరంలోని త్రిగుణ రెసిడెన్సీలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పొల్లాలో బోర్లకు 12లక్షల విద్యుత్ మీటర్లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. మీటరు 6వేల ఖరీదైతే దానిని 30వేలకు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఇందుకు గాను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వద్ద 3600కోట్లు రూపాయలు రుణాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. మీటర్ల కొ నుగోలులో పెద్ద అవినీతి ఉందని 1000కోట్ల కమీషన్ల కోసమే మీటర్లు బిగిస్తు న్నారని విమర్శించారు. మీటర్లు బిగించడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేఖిస్తుందన్నారు. గతంలో ప్రభుత్వాలు మహిళలకు పావలా వడ్డీ, సున్నా వడ్డీకి పొదుపు ద్వారా రుణాలు అందేవని నేడు ప్రభుత్వం మహిళలు ఉపాధి కల్పన కోసం ఎటువంటి నిధులు మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ట్యాక్స్‌లు, నిత్యావసర వస్తువుల ధరలు, పెరిగాపోయాయన్నారు. ప్రజల ఆదాయం తగ్గిందని ఖర్చులు మాత్రం పెరిగి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. వారు అనేక బాత్‌రూం ఫోటోలు కూడా అప్‌లోడ్ చేయాలని చేప్పడం దుర్మార్గమన్నారు. విద్యార్థులు చదువులో వెనుకబడిపోయారని, లక్షల మంది పెన్షన్‌లు తొలగించారన్నారు. మూడున్నర సంవత్సరంలో అభివృద్ధి ఏమి లేదన్నారు. సచివాలయంలో ఐఏఎస్ అధికారం ఎవరూ ఉండటం లేదన్నారు. వైద్యశాలలో వైద్యం చేసే వారు కూడా కరువైనారన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రకు పెద్దఎత్తున స్పందన వస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో వైసీపీకి 26 జిల్లాల్లో 26 సీట్లు కూడా రావన్నారు. కర్నూలు జిల్లాలో 14 శాసనసభస్థానాల్లో, రెండు ఎంపీ స్థానాల్లో ఓటమి తప్పదన్నారు. వైసీపీ ప్రభుత్వంపై పేదవారికి నమ్మకం పోయిందని ప్రజలు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారన్నారు.

రేషన్ బియ్యంను పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర - వెల్దుర్తి : 44 జాతీయ క్రాస్ రోడ్డు నుంచి చెరుకులపాడు రస్తాలో ఉరుకుంద ఈరన్న రైస్ మిల్లు పరిధిలో గల గుడిసెలో అక్రమ ంగా నిల్వ ఉంచిన 335బస్తాల బియ్యమును విజిలెన్స్ అధికారులు బుధవారం స్వాధీనం చేసు కున్నారు. విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి విజిలెన్స్ డిఎస్పి తిరుమలేష్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 150 క్వింటాళ్ల బియ్యంను రెండు ప్రత్యేక వాహనాల్లో కర్నూలు విజిలెన్స్ సప్లై గోడౌన్‌కు తరలించామని రైస్ మిల్లులో ఉన్న సోదాలు నిర్వహించామన్నారు. అక్రమంగా గుడిసెలో నిలవంచిన రైస్ మిల్ ఓనర్ చింతలయ్య పై కేసు నమోదు చేశామని స్థానిక పోలీస్ స్టేషన్లకు అప్పగించామన్నారు.

ఈ పంట నమోదు త్వరగా చేపట్టాలి

విశాలాంధ్ర-సి.బెళగల్ : రైతులు రబీ సీజన్లో వేసిన పంటలను ఈక్రాప్ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని కొత్తకోట, కొండాపురం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ సందర్శించారు. అనంతరం ఆయన మొక్కజొన్న వేసిన రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంట సస్యరక్షణ పద్ధతులను గురించి ఆయన రైతులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వినోద్, వ్యవసాయ సిబ్బంది రాజశేఖర్ నాయక్, చంద్రశేఖర్,వెంకటేష్ రైతులు లక్ష్మన్న, రామదాసు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధ్యం

విశాలాంధ్ర - గోనెగండ్ల : రైతులు యాజమాన్య పద్ధతులు ద్వారా అధిక దిగుబడులు సాధ్యం అవుతుందని,సిజేంటా ఇండియా లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ విశ్వజిత్ ట్రేడర్స్ అధినేత కె పరమేశ్వర రెడ్డి, సిజేంటా సీడ్స్ కంపేనీ మేనేజర్ ముజీబ్ భాష, పెస్టిసైడ్ ట్రేడర్స్ మేనేజర్ వాసుదేవ రెడ్డి లు అన్నారు.బుధవారం గోనెగండ్ల మండల పరిధిలోని బోడేపాడు గ్రామంలో రామ గిడ్డయ్య అనే రైతు మిరప పంట 3ఎకరాలుసాగుచేశాడు. మిరప పంట దిగుబడిని సిజేంటా ఇండియా లిమిటెడ్ వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ సిజేంటా ప్రహెూర్ విత్తనాల తో సాగు చేసిన మిరప పంటలు ఆధిక దిగుబడులు ఇస్తుందని అన్నారు. ఈ పంటలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ గా ఉంటుంది.మిరప పంటకు నల్ల తామర వ్యాధి సోకినప్పుడు,వ్యవసాయ శాఖ అధికారులను కలసి వారి సూచనలు సలహాలు తీసుకుని పాటించాలి.అలాగే పిచాకారి మందులు వాడాలని అన్నారు.అనంతరం మిరప రైతు రామ గిడ్డయ్య కు పూలమాల, శాలువా తో సన్మానం చేశారు.ప్రతి రైతు రామ గిడ్డయ్య ను ఆదర్శం తీసుకోవాలని రైతులకు సూచించారు.ప్రతి రైతు సిజేంటా ప్రహెూర్ విత్తనం వేసుకోని మిరప పంట ఆధిక దిగుబడి సాధించేలా,చూసుకోవాలని రైతులకు సూచించారు.బొడెపాడు నాగేంద్ర రెడ్డి, మనోహర్, శేఖర్,సోమ శేఖర్,తిరుమలేష్,శివ, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన పెన్షన్లను యధావిధిగా కొనసాగించాలి

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇస్తున్న పెన్షన్లను వివిధ కారణాలతో, షరతులతో తొలగించడం దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని తొలగించిన పెన్షన్లను తక్షణమే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీ.ఎం. జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే అర్హులందరికీ పెన్షన్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఉన్న వాటిని 300 యూనిట్లు కరెంట్ వాడుతున్నా రని,ఆశ, అంగన్వాడి, ఉద్యోగం ఉందనో రకరకాల కారణాలతో అనేక సంవత్సరముల నుండి పేదలకు ఇస్తున్న పెన్షన్లను తొలగిస్తున్నారని వారి కడుపు కొడుతున్నారని తక్షణమే తొలగించిన పెన్షన్లు అన్నిటిని యధావిధిగా కొనసాగించాలని ఆయన కోరారు. ప్రజల పక్షాన ప్రతిపక్షపార్టీలనాయకులు మాట్లాడుతుంటే సీ.ఎం. జగన్ రెడ్డి మాట్లాడేవాళ్ళని, ప్రశ్నించే వాళ్ళని జిల్లాకలెక్టర్లు తిట్టాలని మాట్లాడటం, ఎదురుదాడికి దిగడం,విడ్డూరంగా ఉందని, లక్షలాది పెన్షన్లు తొలగించి, కొద్ది మందికి కొత్త వారికి పెన్షన్లు ఇచ్చి తన మీడియాలో అసత్య ప్రచారం చేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టడానికి సీఎం ప్రయత్నం చేస్తున్నారని బి.గిడ్డయ్య రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రక్తదానం చేయండి ...పాణాలు నిలబెట్టండి

విశాలాంధ్ర - హొళగుంద : ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు నిలబెట్టుకోవాలని వైకాపా యువ నాయకుడు ఎస్కే గిరి కోరారు. కర్నూల్ విశ్వ భారతి ఆస్పత్రిలో అనసూయ అనే గర్భవతికి బి నెగెటిప్రక్తాన్ని వైకాపా యువ నాయకుడు ఎస్కే గిరి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ప్రాణ హాని జరగదని తాను 21 సారి రక్త దానం చేశానని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మరి మల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

250 గ్రాములు బంగారం స్వాధీనం

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : గడచిన జూలై నెలలో షరాఫ్ భజార్ లోని సోని దయాలల్ జువెలరీ షాప్ లో జరిగిన దొంగతనం కేసులో 250 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆదోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ విక్రమసింహ తెలిపారు. బుధవారం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 22న సోనీ దయాలాల్ జువెలరీ షాప్ యజమాని తన దుకాణంలో దొంగతనం జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలింపు చేపట్టగా బళ్లారి టౌన్ కు సమీపంలో సంగనకల్లు గ్రామంలో జి.మహేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి ఆయన నివాసంలో 250గ్రాముల 22బంగారు చైన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు తొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు ఉంటుందన్నారు.

విద్యాభివృద్ధికి వైసిపి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో మోడల్ హై స్కూల్ లో

బుధవారం ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ 8వ తరగతి చదువుతున్న 216 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా నిరుపేద విద్యార్థులకు డిజిటల్ విద్య అందించేందుకు సీ.ఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న కార్యక్రమాలు చేపట్టారన్నారు. విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పలు పథకాలను విద్యార్థుల కోసం అమలు చేస్తున్నారన్నారు. జిల్లా విద్య శాఖ అధికారి డి.ఈ.ఓరంగా రెడ్డి, స్కూల్ ఇంచార్జి హెచ్.యం ఇనాయతుల్లాహ్,యస్.ఎం.సిచైర్మన్‌వరప్రసాద్,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ : రాష్ట్రంలో జగన్‌తోనే విద్యకిచ్చిన ప్రాధాన్యత సాధ్యమైందని వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ళ.మల్లికార్జున,జెడ్పీటీసీ సభ్యులు రామకృష్ణ,ఎమ్పీపీఓ రంగస్వామిలు అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ పాఠశాలలో 8వ తరగతి 194 మంది విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణి చేశారు. వారు మాట్లాడు తూ రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకొని విద్యకిచ్చిన ప్రాద్యానం వల్ల అన్ని వర్గాల విద్యార్థిని విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.నేడు పెరిగిపోతున్న టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్యార్థులకు ట్యాబ్ లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.విద్యార్థులు విద్యలో రాణించి రాష్ట్రానికి పేరు తేచ్చెలా ఉన్నతంగా చదవలాన్నారు. పాఠశాల హెచ్ఎం సుభాషిణి, విద్యా కమిటీ చైర్మన్ రంజిత్‌భాష, వైసీపీ నాయకులు యూసుఫ్ భాష, పల్లె దొడ్డి చంద్రన్న, పాలకుర్తి ప్రతాప్, సహదేవా, గుండ్లకొండ సురేంద్ర గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

.**విశాలాంధ్ర - ఆస్పరి :** మండల పరిధిలోని చిగిలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 49 మంది విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ రాధాకృష్ణ లు బుధవారం ప్రధానోపాధ్యాయులు కాశీ విశ్వనాథ్ శాస్త్రి ఆధ్వర్యంలో ట్యాబులు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కౌతాళం : భావి తరానికి విద్యార్థులు పునాదులను అందు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి అన్నారు.మండల అధ్యక్షులు అమరేష్, జడ్పిటిసి రాధా ప్రియదర్శిని, మండల ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, ట్రస్ట్ కమిటీ చైర్మన్ నాగరాజుగౌడ్, ప్రధాన ఉపాధ్యాయురాలు గౌరమ్మ, మాజీ జెడ్పిటిసి దాట్ల కృష్ణంరాజు, ప్రహల్లాద చారి, పాఠశాల కమిటీ చైర్మన్ వడ్డే రాముడు కో ఆప్షన్ నెంబర్ మహబూబ్‌సాబ్,గ్రామసర్పంచ్ పాల్‌దినకర్,మాజీ సర్పంచ్ అవతారం, ఉప సర్పంచ్ తిక్కయ్య, ఏకాంబర రెడ్డి, అబ్దుల్ సమాద్, దాట్ల సుబ్బరాజు, గురు రాఘవేంద్ర రెడ్డి, అనిల్ కుమార్, మరి గౌడ పాల్గొన్నారు.